- భారత సరిహద్దుల్లో బంగ్లా సుప్రీం మాజీ జడ్జి అరెస్ట్
- హైదరాబాద్‌కు వస్తుండగా పుణెలో కూలిన హెలికాప్టర్
- 8 రోజుల కోసం వెళ్లి.. 80 రోజులుగా చిక్కుకొని
- 10 వేల కోట్లతో 'విజ్ఞాన్ ధార' పథకం: కేంద్రం
- కేంద్రంపై మళ్లీ దేశవ్యాప్తంగా రైతుల ఆందోళనలు

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA



పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..



ఆదివారం SUNDAY 25.8.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4+32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 12+4+32 Pages SUNDAY supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 81 ‖ వెల (Price) రూ.8.00 | సప్తమి

ఆదివారం, సూర్యోదయం: 6-01, సూర్యాస్తమయం: 6-35. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు శ్రావణ మాసం కృష్ణ పక్షం తిథి: సప్తమి తెల్లవారుజామున 3-39 వరకు. నక్షత్రం: భరణి సాయంత్రం 4-45 వరకు. వర్జ్యం: తెల్లవారుజామున 4-21 నుంచి తెల్లవారుజామున 5-53 వరకు. రాహుకాలం: సాయంత్రం 4-59 నుంచి సాయంత్రం 6-33 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-53 నుంచి సాయంత్రం 5-43 వరకు. అమృతకాలం: పగలు 12-13 నుంచి పగలు 1-43 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


కొత్త టేపులు తెచ్చి కొల్చుకోండి.. నా ఫామ్ హౌస్ ఎఫ్‌టీఎల్‌లోనో, బఫర్ జోన్‌లోనో ఉంటే కూల్చుకోండి.. ఇదీ ఓ మంత్రిగారు విసిరిన సవాల్

జలాశయం పక్కనే ఎకరాల్లో ఇల్లు కట్టుకున్న మంత్రి ఇంత ధాటిగా ఎలా మాట్లాడారు అని ఆరా తీస్తే.. లోపలెక్కడో దాచిపెట్టిన మెమో ఎవరికి తెలుస్తుందిలే అన్న ధైర్యమే ఆ మాటల వెనుక ఉన్నదని బయటపడింది.


కానీ, దాచిపెట్టిన మెమోను నమస్తే తెలంగాణ జనం ముందుకు తెస్తున్నది. హైదరాబాద్ జంట జలాశయాల పరిధిలో నిర్మాణాలకైనా, కూల్చివేతలకైనా ప్రాతిపదిక ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ కానే కావు. ఎఫ్‌టీల్ నుంచి 500 మీటర్ల దూరం అంటే అక్షరాల అరకిలోమీటరు వరకూ నిషిద్ధ ప్రాంతం. అక్కడ ఎలాంటి కట్టడాలూ కట్టకూడదు. కడితే కూల్చిపారేయాలి. ఇది 2005లో కాంగ్రెస్ ప్రభుత్వం నిపుణుల కమిటీని నియమించి మరీ తెచ్చిన మెమో (261/I1/2006, Dt.16.7.2007) సారాంశం.

మరోవైపు భవన నిర్మాణ అనుమతుల కోసం 7.4.2012న కాంగ్రెస్ ప్రభుత్వమే 19 జీవోలను మేళవించి కొత్తగా 168 జీవోను ఇచ్చింది. దీని ప్రకారం ఎఫ్‌టీఎల్ నుంచి 100 మీటర్ల పరిధిని రిక్రియేషన్ జోన్‌గా పరిగణించింది. ఇక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్ట కూడదు.

మరి మీరే చూడండి. కింది ఫొటోల్లో కనిపిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఇల్లు (1వ ఫొటో), ఎమ్మెల్యే వివేక్ ఫామ్‌హౌస్ (2వ ఫొటో) జలాశయానికి 100 మీటర్ల దూరం పైబడి ఉన్నాయా? కనీసం అర కిలోమీటర్ దూరం పైబడి ఉన్నాయా? ఉన్నట్టు మీకు అనిపిస్తున్నాయా? కనిపిస్తున్నాయా?

## కొత్తగా టేపులు కొనడం అవసరమా?




## ఈ సర్కారుకు వీటిని కూల్చే దమ్ముందా?




# టేపులెందుకు దండగ.. ఉత్తర్వులే ఉండగ!

**ఈ ప్రభుత్వానికి ఒక చట్టం లేదు. ఒక నిబంధన లేదు.** ఒక విధానం లేదు. రాజ్యాంగం పౌరులకు కల్పించిన ప్రాథమిక హక్కుల పట్ల కనీస గౌరవం లేదు. ఆఖరుకు పౌరునికి తన వాదన వినిపించుకునే సమయం కూడా లేదు. ఒక్క నోటీసు కూడా ఇవ్వకుండా.. ఏ ఒక్క వాదనా వినకుండా..ఏ చట్ట ప్రక్రియనూ పాటించకుండా అర్ధరాత్రి.. తెల్లవారు జామున..దానితో పాటు శని, ఆది వంటి కోర్టులకు సెలవులుండే రోజుల్లో.. ఏదో శత్రుదేశం మీద జరిపినట్టు దాడులు, ధ్వంసాలు. కనీసం ఇంట్లోని విలువైన లేదా అవసరమైన వస్తువులు కూడా తీసుకునే వ్యవధి ఇవ్వకుండా కూల్చివేతలు.

**అక్రమాలని ఎవరు నిర్ధారించారు? ఏ పద్ధతి పాటించారు?** తెలియదు.. నిర్మించిన వారి వాదన ఏమిటి? తెలియదు.. మరి అలాంటి స్థలంలో ఎలా అనుమతులిచ్చారు? తెలియదు.. ఇంటి నంబరు, విద్యుత్తు, మంచినీరు, రహదారి తదితర పౌర సౌకర్యాలు ఎలా కల్పించారు? తెలియదు. ఒకే స్థలంలో ఒక భవనం కూల్చి పక్కనే మరో భవనాన్ని మాత్రం ఎందుకు ముట్టుకోవడం లేదో అంతకన్నా తెలియదు.

**అక్రమ నిర్మాణమైతే నిరభ్యంతరంగా కూల్చేయండి. తప్పు లేదు.** కానీ భారత రాజ్యాంగం, చట్ట సభలు ఇందుకోసం కొన్ని చట్టాలు రూపొందించాయి. వాటిని పాటించాలి. నోటీసులివ్వాలి. వాదనలు వినాలి. తగినంత సమయం ఇచ్చి తర్వాత కూల్చివేతలు మొదలు పెట్టాలి. అంతేగాని రాత్రికి రాత్రి పిండారీలు మీద పడట్టు ఈ దాడులేమిటి? రజాకార్లు ఊరిమీద పడట్టు ఈ భయోత్పాతం సృష్టించడమేమిటి? ఆ భవనాలేం రాత్రికి రాత్రి ఎక్కడికన్నా పారిపోతాయా?! వాటిని నిర్మించిన వారు ఎక్కడికైనా ఎత్తుకుపోతారా? కోర్టుకు పోయే అవకాశం కూడా ఇవ్వకుండా ఈ చీకటి దాడులేమిటి?

**కూల్చివేతల్లో ఒక్క కాంగ్రెస్ నేత భవనమూ ఎందుకు లేదు?** ప్రత్యర్థి పార్టీ నేతలే టార్గెట్‌గా ఫ్యాక్షన్ రాజకీయాలు నడుస్తున్నాయి. రాజకీయ కక్షలు తీర్చుకోవడానికి, ప్రత్యర్థులను టెర్రరైజ్ చేయడానికి 'ఏలినవారు కోరిన కోర్కెలు' తీర్చని వారిపై కక్ష తీర్చుకోవడానికి ప్రభుత్వం ఉత్తరాదిలోని బుల్డోజర్ రాజకీయం ఎంచుకుందా? దీని వెనక ఉన్న ఎత్తుగడ ఏమిటి? ప్రభుత్వం గమనించిందో లేదో ఇలాంటి కూల్చివేతల మీద ఈ మధ్యే ఒక కోర్టు '20 ఏండ్ల క్రితం కట్టిన భవనానికి అన్ని రకాల అనుమతులు ఇచ్చి, పౌరసౌకర్యాలన్నీ కల్పించి, పన్నులు కూడా వసూలు చేసుకొని ఇప్పుడు హఠాత్తుగా అక్రమ కట్టడమని కూలుస్తామంటారా?' అని ఆగ్రహం వ్యక్తం చేసింది. దేశంలో ఒక రాజ్యాంగం ఉంది. దాన్ని ప్రభుత్వం, దాని తాలూకు కూల్చివేతల బ్రిగేడ్‌లు గమనించాలి! రాష్ట్రం ఎవరి జాగీరు కాదు!

## ఎఫ్‌టీఎల్ నుంచి 500 మీటర్ల దాకా ఇటుక పేర్చొద్దు.. గోడ కట్టొద్దు

## అది పూర్తిగా నిషిద్ధ ప్రాంతం.. 2007లోనే పురపాలక శాఖ మెమో జారీ

## కిలోమీటరు పరిధిలోని నిర్మాణాలపైనా ప్రత్యేక ఆంక్షలు విధించిన సర్కారు

- ఈ మెమో మేరకే నిర్మాణ అనుమతులకు ఎన్‌వోసీ జారీ
- బయటికి రాకుండా మెమోను తొక్కిపెడుతున్న జలమండలి
- జీవో 168 ప్రకారమూ వంద మీటర్ల పరిధిలో నిషేధాజ్ఞలు

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, ఆగస్టు 24 (నమస్తే తెలంగాణ): హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ (గండిపేట) పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం (ఎఫ్‌టీఎల్) నుంచి అర కిలోమీటరు వరకు ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దు. 2007లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం జారీచేసిన మెమోలో ఉన్న కీలకమైన నిబంధన ఇది. ఈ రూల్‌ను ఏదో ఆషామాషీగా తీసుకురాలేదు. ఈపీటీఆర్ఐ, ఐఐసీటీ, ఎన్జీఆర్ఐ వంటి కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలతో వివిధ శాఖల ఇంజినీర్లు కలిసి ఏకంగా రెండేండ్లపాటు లోతైన అధ్యయనం చేసిన తర్వాతే ఈ నిబంధనలను తీసుకొచ్చారు. కూల్చివేతలకు కారణమేంటని హైడ్రా అధికారులను అడిగితే, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో ఈ నిర్మాణాలు ఉన్నాయని చెప్తున్నారు. 2007 మెమో ప్రకారం ఎఫ్‌టీఎల్ నుంచి అర కిలోమీటరు వరకు ఉన్న నిర్మాణాలను కూడా కూలగొట్టాలి › 2వ పేజీలో

### 111 జీవో ప్రాంతాలకూ హైడ్రా విస్తరణ?



- పరిధి పెంచనున్న ప్రభుత్వం
- రేపో మాపో ఆర్డినెన్స్ జారీ
- అందుకోసమే అసెంబ్లీ ప్రొరోగ్ › 3

### సినీ పెద్దలు కలవలేదనే కక్ష!

- ఎన్ కన్వెన్షన్‌పై మంత్రి కోమటిరెడ్డి ఫిర్యాదు
- మూడు రోజుల్లోనే నేలమట్టం చేసిన హైడ్రా › 3

### టార్గెట్ పల్లా



అనురాగ్, గాయత్రి విద్యా సంస్థల భవనాలు బఫర్‌జోన్‌లో ఉన్నాయని ఇరిగేషన్‌శాఖ ఫిర్యాదు

పోచారం ఐటీ కారిడార్ పీఎస్‌లో కేసు నమోదు

రాజకీయ కక్షలతోనే కేసులు.. చట్టపరంగా పోరాడుతాం: పల్లా రాజేశ్వర్‌రెడ్డి › 2

- సీఎం రేవంత్.. వింటున్నారా?




### బుల్డోజర్ న్యాయం అనాగరికం

ఎవరైనా వ్యక్తి తప్పు చేసినట్టు ఆరోపణలు వస్తే.. అతడు తప్పు చేశాడా, లేదా? అని నిర్ధారించి, శిక్ష వేయాల్సింది కోర్టు. ఏవైనా ఆరోపణలు రాగానే న్యాయన్యాయాలను విచారించకుండా ప్రభుత్వమే కూల్చడం చట్టాలను పాటించకపోవడమే అవుతుంది. ఇది తీవ్ర అనాగరికం, అన్యాయం. బుల్డోజర్ న్యాయం ఆమోదనీయం కాదు. అలాంటి కూల్చివేతలు వెంటనే ఆపాలి.

- ప్రియాంక గాంధీ, కాంగ్రెస్ నాయకురాలు (బుల్డోజర్ న్యాయంపై శనివారం చేసిన వ్యాఖ్యలు)

### నాగార్జున ఎన్ కన్వెన్షన్ కూల్చివేత

- తెల్లవారుజాము నుంచే హైడ్రా ఆపరేషన్
- తుమ్మిడికుంట చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లో 3.30 ఎకరాల్లో అక్రమ నిర్మాణాలు: రంగనాథ్
- ఫిర్యాదులు రావడంతోనే కూల్చివేత › 3



తుమ్మిడికుంట చెరువును ఆనుకుని ఉన్న నటుడు నాగార్జున ఎన్‌కన్వెన్షన్ సెంటర్‌ను కూల్చేసిన దృశ్యం

### అంగుళం భూమినీ ఆక్రమించలేదు!

- కోర్టు ఆదేశాలకు విరుద్ధంగా కూల్చివేతలు
- నోటీసులివ్వకుండా కూల్చడం బాధాకరం
- తీర్పు వ్యతిరేకమైతే నేనే కూల్చేస్తా: నాగార్జున › 3

### నోటీసులు, గడువు ఇవ్వకుండా ఎట్ల కూలుస్తరు?


- ఏ నిబంధన కింద ఇంత అర్జంట్ చర్యలు
- హైడ్రాను నిలదీసిన హైకోర్టు.. స్టే విధింపు › 3

### కొలువు రాలేదని ఆత్మహత్య

భూదాన్‌పోచంపల్లిలో విషాదం › 7

### డెంగ్యూతో ఇంజినీరింగ్ విద్యార్థి మృతి

మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో ఘటన › 6



### ప్రజాభవన్ ముట్టడి తథ్యం

- రుణమాఫీకి డెడ్‌లైన్ సెప్టెంబర్ 15
- రైతు ఐక్య కార్యాచరణ కమిటీ అల్టిమేటం
- రైతుల నిరసనకు బీఆర్ఎస్ సంఘీభావం
- హాజరైన వేముల, బాజిరెడ్డి, జీవన్‌రెడ్డి
- ఆర్మూర్‌లో రైతుల మహాధర్నా సక్సెస్ › 7

షరతుల్లేని రుణమాఫీ, రైతుభరోసా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని నిజామాబాద్ రూరల్, బాల్కొండ, ఆర్మూర్ నియోజకవర్గాల పరిధిలోని రైతులు మామిడిపల్లి చౌరస్తాలో శనివారం మహాధర్నా నిర్వహించారు.



శనివారం హైదరాబాద్ మహిళా కమిషన్ కార్యాలయంలో కేటీఆర్‌కు రాఖీ కడుతున్న మహిళా కమిషన్ సభ్యురాలు


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 64 | 109 | 190 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 131 | 216 |

Conditions Apply

Issued in the interest of consumers


### తెలంగాణ పాములను కాపాడుతున్నదెవరు?

హైదరాబాద్‌లో కర్ణాటక వాల్మీకి స్కామ్ లింకులు

- ఆర్బీఎల్ బ్యాంకుకు చెందిన 9 ఖాతాల్లో 45 కోట్లు జమ › 10
- స్కామ్‌కు సంబంధించి రాష్ట్రంలో సిట్, సీబీఐ, ఈడీ సోదాలు
- వాల్మీకి కార్పొరేషన్ స్కామ్ విచారణలో రోజుకో కొత్త మలుపు
- సూసైడ్‌తో స్కామ్ గుట్టురట్టు చేసిన సూపరింటెండెంట్‌పై కేసు
- అతడే కీలక నిందితుడు అని పేర్కొంటూ సిట్ రెండో చార్జిషీట్
- తన భర్తను కావాలనే ఇరికిస్తున్నారన్న మృతుడి భార్య కవిత



### సిద్ధూ ఔట్?

- కర్ణాటకలో సీఎం మార్పు?
- పీకల్లోతు కేసుల్లో సీఎం › 10
- సిద్ధూకు మద్దతంటూనే ప్లాన్ బీ సిద్ధం చేస్తున్న హైకమాండ్

### బేసిక్‌పై 50% పింఛన్

- యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ ప్రకటించిన కేంద్రం
- చివరి 12 నెలల సగటు బేసిక్ పేపై 50% పెన్షన్
- 2004 ఏప్రిల్ 1 తర్వాత చేరిన వారికి వర్తింపు
- 23 లక్షల మంది కేంద్ర ఉద్యోగులకు ప్రయోజనం
- ఎన్‌పీఎస్‌లో కొనసాగడమా, యూపీఎస్‌లో చేరడమా అన్నది ఉద్యోగులే నిర్ణయించుకోవచ్చు › 10

### రాఖీ కడితే నోటీసులు!

- కేటీఆర్‌కు దట్టి, రాఖీలు కట్టిన ఆరుగురు మహిళా కమిషన్ సభ్యులకు తాఖీదులు
- వారికి నోటీసులు జారీ చేసిన చైర్‌పర్సన్
- మహిళా కమిషన్ ఎదుట కేటీఆర్ హాజరు
- యథాలాపంగా చేసిన వ్యాఖ్యలపై విచారం వ్యక్తం చేసినట్టు కమిషన్‌కు వివరించా
- మరోసారి రమ్మన్నారు.. తప్పకుండా వెళ్తా

బీఆర్ఎస్ మహిళా నేతలపై కాంగ్రెస్ మహిళా నేతల దాడులను ఖండిస్తున్నా: కేటీఆర్ › 5